క్లుప్తంగా

అన్నప్రసాద వితరణ



అన్నప్రసాద వితరణకు క్యూలైన్‌లో నిలుచున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని అశ్వరావుపేట రోడ్డు హైస్కూల్ వద్ద వేంచేసియున్న వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ సన్నిధిలో అన్న ప్రసాద వితరణ బుధవారం ఘనంగా నిర్వహించారు. సుమారుగా 2100 మంది అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. కార్యక్రమంలో కొంతేటి షణ్ముఖరావు, కొమ్మసాని రవీందర్ రెడ్డి, చల్లా వరప్రసాద్, శీధరాల శ్రీనివాస వెంకట గంగాధర్, చెన్నూరి శివాజీ కృష్ణ, కల్లూరి మురళీకృష్ణ, గారపాటి రాంప్రసాద్, భక్తాంజనేయ స్వీట్ షాప్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పకు ఏకాదశ రుద్రాభిషేకం



అయ్యప్పకు ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం రూరల్: అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం కావడంతో మండలంలోని గురవాయిగూడెం శ్రీఅయ్యప్ప స్వామి వారి క్షేత్రంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు జొన్నలగడ్డ తేజ స్వామి మూలవిరాట్‌కి ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో హోమగుండం వద్ద లక్ష్మీ గణపతి హోమాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కామవరపుకోట విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు

కామవరపుకోట: రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గసిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఏలూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో అండర్-17 విభాగంలో జి.సంధ్య, జె.సుప్రియ, బి.సాయి లహరీ, జి.నిసీసంజన, బి.రోహన్, ఎ.శ్యామ్, రెడ్డి పవన్ కుమార్ అండర్-14 విభాగంలో జల్లి నాగచైతన్య, జి.జెస్సి, జి.ఝాన్సీ విశేష ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రహదారి గోతులతో ప్రమాదాలు



రోడ్డుపై పల్టీకొట్టిన పుల్లల లోడు ట్రాక్టర్

టి.నరసాపురం: రోడ్లు అధ్వాన్నంగా ఉండటం, గోతుల మయంగా ఉండటంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మండంలోని బొర్రంపాలెంలో రోడ్డుపై పెద్దపెద్ద గోతులు ఉండటంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. గత వారం రోజుల్లో బొర్రంపాలెంలో మూడు కలప ట్రాక్టర్లు పల్టీ కొట్టాయి. తాజాగా బుధవారం బొర్రంపాలెం నుంచి రావికంపాడు వైపు వెళుతున్న పుల్లల ట్రాక్టర్ రోడ్డుపై తిరగబడింది. రోడ్డుపై గోతులు పూడ్చి రహదారులను అభివృద్ధి చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు రాహుల్ ఎంపిక



రాహుల్‌ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, కోచ్

కొయ్యలగూడెం: నేషనల్ సెపక్ తక్రా పోటీలకు తమ కళాశాలకు చెందిన వై.రాహుల్ ఎంపికైనట్లు వీఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ఎన్ స్వామి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, కోచ్, ప్రిన్సిపాల్ అభినందించారు.

గాంధీజీ మార్గం అనుసరణీయం

- వాడవాడలా గాంధీ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన, బుట్టాయగూడెం రోడ్డు గాంధీ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తిన లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకుండా, గ్రామ స్వరాజ్యం కోసం పోరాడిన మహనీయుడు గాంధీ అన్నారు. గాంధీ బాటలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యాన్ని ఆచరించారని, దానిలో భాగంగానే సచివాలయం, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి, మారుమూల గ్రామాలకు కూడా ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు వాసవి రత్నం, ముప్పిడి వీరాంజనేయులు, వైసీపీ పట్టణాధ్యక్షులు చిటికెన అచ్యుతరామయ్య, ఎల్.వెంకటేశ్వరరావు, నంబూరు రామచంద్రరాజు, కమిషనర్ నరేంద్ర కుమార్, మేనేజర్ వెంకటరమణ, ఏఈ సంధ్యారాణి, జీవన్, సోమరాజులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయం వద్ద

చింతలపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎంపీపీ డాక్టర్ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్ ఎంఈవోలు జి.రామారావు, కిరణ్ బాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నగర పంచాయతీ వద్ద

చింతలపూడి నగర పంచాయతీ కార్యాలయం వద్ద నగర పంచాయతీ కమిషనర్ డి.పావని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సబ్ జైలులో

చింతలపూడి పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు సబ్‌జైల్లో ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. జైల్ సూపరింటెండెంట్ కృపానందం సోషల్ వర్కర్ ఎండి అక్బర్ అలి, సబ్‌జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం.ఉషారాణి, కె.ఇందిరా కుమారి, , దారావతు మల్లేష్, పి.ఏడుకొండలు, విజయ కృష్ణ పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో

టి.నరసాపురం: మండలంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ప్రధానంగా టి.నరసాపురం, కె.జగ్గవరం, మక్కినవారిగూడెం, బొర్రంపాలెం, కృష్ణాపురం గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘాలు, గిరిజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దామిశెట్టి కేశవరావు, వినుకొండ కుమార్‌రాజు, అత్తులూరి పాపారావు, కృష్ణాపురంలో జరిగిన కార్యక్రమంలో జరబల చందానాయక్, వేణు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో

కుక్కునూరు: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రాయి రవి ఆధ్వర్యంలో స్థానిక గుట్ట సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట గాంధీ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అయితా కోటేశ్వరరావు, గంజి రాజేష్, వేల్పుల శ్రీనివాస్, జక్కం నాగేశ్వరావు, మాగంటి శ్రీనివాస్, సూరం తిరుపతిరావు, రావి మధు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

కొయ్యలగూడెం: ప్రపంచ అహింసా దినోత్సవం, గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలను బుధవారం ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. అదే విధంగా బస్టాండ్ ప్రాంగణంలోని మహాత్ముడి విగ్రహం వద్ద మానవత సంస్థ సభ్యులు నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం లైబ్రరీ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్ముడి చిత్ర పటానికి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మహాత్ముని బాటలో నడవాలి

ద్వారకాతిరుమల: మహాత్మా గాంధీ గాంధీ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ద్వారకాతిరుమలలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర శివాజీ, దూలపల్లి ప్రసాద్, ఉప్పల కిషోర్, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, చెన్నూరి రామకృష్ణ, నడికట్టి చిన్న, వెజ్జు వేణు, తాటి సుబ్బారావు, కంచుం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం: మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చింతలపూడి: మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసి, అధికారులు



కామవరపు కోట: గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



టి.నరసాపురం: గాంధీ జయంది వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



కొయ్యలగూడెం: మహాత్మా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మానవత సంస్థ సభ్యులు



ద్వారకాతిరుమల: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కుక్కునూరు: మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

జాతిపిత బాపూజీకి ఘన నివాళి



బుట్టాయగూడెం: ఎన్ఆర్‌పాలెంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు



ఐటీడీఏలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఏపీఓ, డీఎస్పీ

బుట్టాయగూడెం: సమస్త మానవాళికి బాపూజీ ఎంచుకున్న మార్గం అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని నూతిరామన్నపాలెంలో బుధవారం జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, మార్గం, అహింసా మార్గాలను ప్రతీ ఒక్కరూ అనుచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి గగ్గులోతు మోహన్ రావు, సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొడియం లక్ష్మణరావు, కలిదిండి విజయరామరాజు, చాటరీ నాగేశ్వరరావు, కిషోర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏలో

మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏపీఓ పీవీఎస్ నాయుడు, పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐటీడీఏలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ఏపీఓ, డీఎస్పీతోపాటు ఐటీడీఏ అధికారులు, సిబ్బంది చెత్తమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రకాష్, ఈఈ కేవీఎస్ఎన్ కుమార్, డీవైఈఓ కె.నీలయ్య, ఏఎంఓ కె. సిరమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

కామవరపుకోట: మండలంలో వీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మానుకొండ రత్తమ్మ కాలుకు గాయం కావడంతో కాలు తొలగించాలని వైద్యులు సూచించారు. దీంతో వైద్య పరీక్షల నిమిత్తం దాతల నుంచి సమకూర్చిన రూ.4,401 నగదును రత్తమ్మకు సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసినట్లు చైర్మన్ వీరమల్లు మధు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు టీవీఎస్ రాజు, అమ్మ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తగదు

లింగపాలెం: పంచాయతీలో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కార్యదర్శిపై ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ధర్మాజీగూడెంలో నిర్వహించిన స్వచ్ఛహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రోషన్ పాల్గొన్న అనంతరం ఆయన వేదికపై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా చెత్త కుండీల్లో వేయాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ కొత్తూరు మౌనిక, ఎంపీడీవో వాణి, ఈవోపీఆర్డీ డి.రత్నకుమార్, మండల టీడీపీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతి, నాయకులు గారపాటి బుజ్జియ, రామ్మోహనరావు, వెంకటేశ్వరరావు, పాతూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో 'దసరా' సందడి



ద్వారకాతిరుమల: రాజరాజేశ్వరి ఆలయం వద్ద ముస్తాబైన మందిరం



జంగారెడ్డిగూడెం: నూకాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు



కొయ్యలగూడెం: దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న కనకదుర్గమ్మ ఆలయం

ద్వారకాతిరుమల: పల్లెల్లో దసరా పండుగ సందడి మొదలైంది. బుధవారం ఎక్కడ చూసినా ముస్తాబైన మందిరాలు, కొలువు దీరనున్న దుర్గాదేవి విగ్రహాలే కనిపించాయి. గురువారం నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు కమిటీల సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ద్వారకాతిరుమలలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు మందిరాన్ని నెలకొల్పారు. గురువారం ఉదయం అమ్మవారిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొచ్చి నెలకొల్పనున్నారు. అలాగే దొరసానిపాడు, వేంపాడు తదితర గ్రామాల్లో ఈ ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించనున్నారు.

నూకాలమ్మ దేవస్థానంలో

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు) తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో శరన్నవరాత్రి వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజాన మాట్లాడుతూ 3వ తేదీ ఉదయం 6.30 గంటలకు కలశ స్థాపనతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం గ్రామదేవత గంగానమ్మ ఆలయం వరకు మేళ తాళాలతో వేదమంత్రాలతో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి దసరా మహోత్సవాలు

కొయ్యలగూడెం: దసరా మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా అమ్మవార్ల ఆలయాలు పూజలకు ముస్తాబవుతున్నాయి. కొయ్యలగూడెంలోని శ్రీ చక్ర సహిత కనక దుర్గమ్మ ఆలయం, బయ్యనగూడెం, కన్నాపురం, గవరవరం, అచ్యుతాపురం, వై.జంక్షన్‌లోని కనకదుర్గమ్మ ఆలయాలతో పాటు 18 గ్రామాల పరిధిలోని గ్రామదేవతలు శరన్నవ రాత్రులకు విశేష అలంకరణలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

జంగారెడ్డిగూడెం: ఈ నెల 4వ తేదీ శుక్రవారం విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో చింతలపూడి 132 కేవీ విద్యుత్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా స్వచ్ఛతా హీ సేవ



స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: వర్జీనియా వేలం కేంద్రం-1 ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మార్కెట్ యార్డులో సఫాయి మిత్రల సహకారంతో పరిసరాలను శుభ్రం చేసినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి బి.శ్రీహరి తెలిపారు. పట్టణంలో స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ, అనంతరం మానహారం నిర్మించారు. కార్యక్రమంలో వేలం కేంద్రం అధికారులు, సిబ్బంది, వేలం కేంద్రం పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

అలుపెరగని నాయకుడు కారుమూరి



కారుమూరి నాగేశ్వరరావు, సునీల్‌కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకులు కారుమూరి నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు ఇన్‌చార్జ్ కారుమూరి సునీల్‌కుమార్ జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. పట్టణంలో బుట్టాయగూడెం రోడ్‌లో కేక్ కటింగ్ నిర్వహించి, అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ ఫ్రూట్స్ పంపిణీ నిర్వహించారు. స్వచ్ఛంద సేవా సంస్థ సీతామహాలక్ష్మి ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు ముప్పిడి వీరాంజనేయులు, వాసవి రత్నం, టౌన్ ప్రెసిడెంట్ చిటికెల అచ్చిరాజు, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి సోంబాబు, మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, బత్తిన చిన్న, ముప్పిడి శ్రీనివాస్, కౌన్సిలర్ నేత్రు సుబ్బలక్ష్మి గణేష్, ఉగ్గం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవ కౌన్సిల్ సమావేశం



యూటీఎఫ్ మండలం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్‌కే తడాహికో, టి.రామకృష్ణ

జంగారెడ్డిగూడెం: ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలపై గత 50 ఏళ్లుగా సంఘం ఐక్యంతో పోరాటం చేస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల స్వర్ణోత్సవ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎస్‌కే తడాహికో అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్, జిల్లా అధ్యక్షులు ఎస్‌కే ముస్తాఫ్ అలీతో కలిసి సుభాషిణి మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేసి అన్ని ప్రాథమిక పాఠశాలలో బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నిర్వహించిన కమిటీ ఎన్నికల్లో యూటీఎఫ్ జంగారెడ్డిగూడెం మండలం అధ్యక్షుడిగా ఎస్‌కే తడాహికో, ప్రధాన కార్యదర్శిగా టి.రామకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా ఎస్.యేసురత్నం, ఉపాధ్యక్షులుగా పీవీ సత్యనారాయణ, ఎస్.శ్రీదేవి, కోశాధికారిగా ఎం.మురళీమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గుండెపోటుకు సీపీఆర్ నివారిణి



సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న వైద్యుడు బావాజీ

ద్వారకాతిరుమల: గుండెపోటుకు గురై ప్రాణపాయస్థితిలో ఉన్న వారికి సీపీఆర్ చేస్తే నివారిణిలా పని చేసి, ప్రాణాలు నిలుస్తాయని డాక్టర్ నార్ని బావాజీ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీవారి క్షేత్రంలోని హరిణీ కల్యాణ మండపంలో ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం తాడేపల్లిగూడెంకు చెందిన ఆత్మబంధువు సేవా సంఘం వారు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బావాజీ అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన సీపీఆర్‌పై ఆలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో పి.నటరాజారావు, ఆర్.లక్ష్మణస్వామి, సూపరింటెండెంట్ రమణరాజు, ఆంధ్ర హాస్పిటల్ గైనకాలజిస్ట్, ఆలయ సీఎస్‌వో వై.శ్రీనివాసరావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, దుర్గాప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు ప్రారంభం

కుక్కునూరు: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం సద్దుల బతుకమ్మను మండలంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో మొదటి రోజు మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న యర్రా మధు

వేలేరుపాడు: వేలేరుపాడు సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యర్రా మధు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతరేకంగా నడుపుతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినా కొన్ని స్కూళ్లు నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నారని మండల విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు కారం కిషోర్, పసుపులేటి రాజా, తెల్లం రాము, బాబీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.